సేవ చేసే గుణం దేవుడిచ్చిన వరం

నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ కార్యవర్గ బృందంతో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు, జూలై 7: సామాజిక సేవలో లయన్స్ క్లబ్ తన మార్క్‌తో ముందుకు సాగడం ఎంతో అభినందనీయమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం తాండూరు పట్టణంలోని ఎంపీటీ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... సేవ చేసే గుణం దేవుడిచ్చిన వరమన్నారు. అలాంటి వరం కొందరికే ఉంటుందన్నారు. అలాంటి వారిలో లయన్స్ క్లబ్ నిలవడం ఆనందంగా ఉందన్నారు. సమాజ సేవే లక్ష్యంగా మరిన్ని సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కొనసాగిస్తూ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. తాండూరు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రొంపల్లి సంతోష్ కుమార్ గుప్తాతో పాటు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ బృందాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

కొత్త చట్టాలపై అవగాహన

దోమ, జూలై 7 : ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం పాత చట్టాల స్థానంలో తీసుకువచ్చిన కొత్త చట్టాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకొని పోలీసులకు సహకరించాలని ఏఎస్సై చారి పేర్కొన్నారు.ఆదివారం దోమ మండల పరిధిలోని బాస్‌పల్లి గ్రామంలో ప్రజలకు కొత్త చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 150 సంవత్సరాల సుదీర్ఘ కాలం తరువాత బ్రిటీష్ కాలం నాటి చట్టాలను మారుస్తూ కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను అమలులోకి తీసుకువచ్చిందన్నారు. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసి)స్థానంలో భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్)ను తీసుకురాగా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్‌పీ) స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) ను, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్(ఐఈఏ)స్థానంలో భారతీయ సాక్షా అధినీయం (బీఎస్ఏ) తదితర కొత్త చట్టాలను ప్రభుత్వం అమలులోకి తెచ్చిందన్నారు.

బర్కత్‌పుర నివాసి స్విమ్మర్ గంధం క్వీన్ విక్టోరియా ఇంగ్లాండ్ నుంచి తెలంగాణ వచ్చిన సందర్భంగా ఎయిర్‌పోర్టులో అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఇంగ్లిష్ చానెల్‌ను ఈదినందుకు ఆమెను తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు సతీశ్, తదితరులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. – కాచిగూడ, జూలై 7

ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన టిప్పర్

భార్య మృతి, భర్తకు గాయాలు

దుండిగల్, జూలై 7: వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న ఘటనలో ఓ మహిళ అక్కడికక్కడే మరణించగా, ఆమె భర్త స్వల్పగాయాలతో బయటపడ్డాడు. ఈ ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లాకు చెందిన చాకలి భూమయ్య, నాగమణి(38) దంపతులు. బతుకు దెరువు కోసం సంగారెడ్డి జిల్లాలకు వలసొచ్చి ఐడీఏ బొల్లారంలోని రైల్వేగేట్ సమీపంలో ఉన్న సాయిపూజ అపార్ట్‌మెంట్‌లో అద్దెకు ఉంటూ రోజువారీ కూలీలుగా ఉపాధి పొందుతున్నారు. శనివారం మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రాంతంలో బంధువుల ఇంట్లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన భూమయ్య, నాగమణి తమ యాక్టివాపై తిరుగు ప్రయాణమయ్యారు. వీరు ఖాజిపల్లి క్రాస్‌రోడ్డు సమీపంలోని టీ పాయింట్ వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ వీరి ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ వెనుక కూర్చున్న నాగమణి ఒక్కసారిగా ఎగిరి రోడ్డుపై పడగా, ఆమె పైనుంచి టిప్పర్ దూసుకువెళ్లింది. దీంతో ఆమె అక్కడికక్కడే మరణించింది. భూమయ్య స్వల్పగాయాలతో ప్రమాదం నుంచి బయట పడ్డాడు. భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా. ఈ ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ను సూరారంకు చెందిన ప్రసాద్‌గా పోలీసులు గుర్తించారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

మరో విద్యార్థికి గాయాలు

బడంగ్‌పేట, జూలై 7: రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందగా, మరో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. టీకేఆర్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వంశీ, అతడి స్నేహితుడు అభినవ్ కలిసి ఓ శుభకార్యానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా జిల్లెలగూడ వద్ద వీరి వాహనం అదుపుతప్పి విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టడంతో వంశీ అక్కడికక్కడే మృతి చెందాడు. అభినవ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం రాత్రి రెండు గంటల సమయంలో జరిగినట్టు స్థానికంగా ఉన్న సీసీ పుటేజీ ఆధారంగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఆదాయం ఉన్నా..వసతులు సున్నా

- పశువుల సంతలో సమస్యల చింత
- మాల్ సంతలో కనీస సౌకర్యాలు కరువు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రయ, విక్రయదారులు

మాల్‌లో కొనసాగుతున్న పశువుల సంత

యాచారం, జూలై 7: మండల పరిధిలోని మాల్ పశువుల సంతకు ఎంతో ఘన చరిత్ర ఉన్నా ప్రస్తుతం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నది. అటు పాలకులు, ఇటు నిర్వాహకుల నిర్లక్ష్యంతో సంతలో క్రయ విక్రయదారులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సంతలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రతి మంగళవారం నిర్వహించే పశువుల సంతలో మూగ జీవాలకు సైతం అవస్థలు తప్పడం లేదు. మాల్ పశువుల సంత రంగారెడ్డి, నల్గొండ జిల్లాల సరిహద్దులో ఉండటంతో ఎంతో పేరుగాంచింది. చుట్టు పక్కల మండలాలైన చింతపల్లి, మాడ్గు ల, ఆమన్‌గల్, కడ్తాల్, మర్రిగూడ, మంచాల, కందుకూరులోని అనేక గ్రామాల నుంచి రైతులు పశువులను అమ్మేందుకు, కొనుగోలు చేసేందుకు మాల్ సంతకు అధిక సంఖ్యలో వచ్చి తమ వ్యాపార లావాదేవీలను జోరుగా కొనసాగిస్తారు. లక్షల్లో డబ్బులు చేతులు మారడంతో పాటు, వందల సంఖ్యలో పాడి ఆవులు, గేదెలు, కాడెద్దులు, దున్నలు, గొర్రెలు, మేకల క్రయ విక్రయా లు జోరుగా కొనసాగుతాయి. వర్షాకాలం కావడంతో వ్యవసాయం కోసం పశువులను కొనుగోలు చేసేందుకు జిల్లా నుంచే కాకుండా మాచర్ల, గుంటూరు, చిలకలూరిపేట హైదరాబాద్ నుంచి వ్యాపారులు వచ్చి పశువులను, గొర్రెలు, మేకలను కొనుగోలు చేసి రవాణా చేస్తారు. కొంత మంది రైతులు వ్యవసాయానికి పశువులను కొనుగోలు చేయగా, కొంత మంది వ్యాపారులు కొనుగోలు చేసి విక్రయిస్తారు. గొర్రెలు, మేకలు, పొట్టేళ్లను మాంసం కోసం కొనుగోలు చేస్తారు. మాల్ సంత ద్వారా ఎంతో మంది స్వయం ఉపాధిని పొందుతున్నారు.

అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని ఉన్నట్లుగా ఉంది మాల్ సంత దుస్థితి. ఎంతో పేరు, ఎంతో ఆదాయం ఉన్నా అభివృద్ధి అంతంతమాత్రమేనని చెప్పవచ్చును. రూ. సుమారు 75 లక్షలకు పైగా వేలంపాట ద్వారా ఆధాయం వచ్చినప్పట్టికి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారు. వేసవి కాలంలో మండుటెండలో అటు మూగజీవాలు ఇటు అమ్మంకందారులు, కొనుగోలుదారులు నిలువనీడలేక ప్రత్యక్ష నరకం చవిచూశా ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వర్షంలోనే తడుస్తూ వ్యాపారులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సంతలో పశువులకోసం, రైతులు, వ్యాపారుల కోసం తాగునీటి తొట్లు, వాటర్ ట్యాంకులు నిర్మించినప్పట్టికీ అందులో పూర్తి స్థాయిలో నీరులేక పోవడంతో మూగజీవాలు అల్లాడగా, ప్రజలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యాపారుల వద్ద ముక్కుపిండి డబ్బులు వసూళ్లు చేయడంలో చూపే చొరవ సంతలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో మాత్రంలేదని సంత నిర్వహకులపై రైతులు, వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో దూరంనుంచి సంతకు వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు అనేక సమస్యలతో సతమతమవుతున్నామని వాపోతున్నారు. సంతలో నీడకోసం షెడ్లు, నీటి సౌకర్యం కల్పించా లని, అక్రమ వసూళ్లను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. కసాయి వ్యాపారులపై, దళారులపై పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అద్దె స్థలంలో కాకుండా సంతకు ప్రత్యేక స్థలం కెటాయించి, సకల సౌకర్యాలతో సంతను నిర్వహించాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

తాళ్లు అమ్ముకుంటున్న వ్యాపారులు

సమస్యలు పరిష్కరిస్తాం... శ్రీలత, ఈఓపీఆర్డీ

సంతలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాలుగా కృషిచేస్తా. సంతలో ఉన్న నీటితొట్లు, వాటర్ ట్యాం కులు ప్రతి మంగళవారంలోపే పూర్తి స్తాయిలో నింపాలి. సంత సమస్యలపై పంచాయతీ కార్యదర్శి ప్రధాన దృష్టి సారించాలి. సంతలో దళారుల మోసాలపై, అక్రమ వసూళ్లపై తమకు ఫిర్యాదు చేయాలి. సంత నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అక్రమా లపై ప్రత్యేక దృష్టి పెట్టి క్రిమినల్ చర్యలు తీసుంటాం

నేడు చెక్కుల పంపిణీ..

దోమ, జూలై 7: దోమ మండల కేంద్రం లోని రైతువేదికలో సోమవారం లబ్ధిదారు లకు కల్యా ణలక్ష్మి షాదీముబారక్ చెక్కుల ను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పంపి ణీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి ఆది వారం ఓ ప్రకటనలో తెలిపారు. సా యం త్రం నాలుగు గంటలకు జరుగునున్న ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు సకా లంలో విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు వీడ్కోలు సమావేశం

ధారూరు, జూలై 7:ధారూరు మండల కేంద్రంలో సోమవారం ఎంపీపీ, ఎంపీ టీసీలకు వీడ్కోలు సమావేశం నిర్వహి స్తు న్నట్లు ధారూరు ఎంపీడీవో నర్సింహులు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డిలు ఆదివారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి, రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే ప్రసాద్‌కుమార్ హాజరౌతున్నట్లుతెలిపారు. మం డల కేంద్రంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11;30 లకు కార్యక్రమం ఉంటదని తెలిపారు.

నాగోల్ పరిధిలో భారీ చోరీ

గేటెడ్ కమ్యూనిటీలోకి చొరబడ్డ దొంగలు - 40 తులాల బంగారు ఆభరణాలు, లక్ష నగదు అపహరణ

గోల్డెన్ లీవ్స్ విల్లాస్ గేటెడ్ కమ్యూనిటీలో దొంగతనం జరిగిన విల్లా

మన్సూరాబాద్, జూలై 7: దుండగులు తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. ఈ ఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎస్.సుధీర్‌కృష్ణ కథనం ప్రకారం.. నాగోల్, జైపురికాలనీ సమీపంలోని గోల్డెన్ లీవ్స్ విల్లాస్ గేటెడ్ కమ్యూనిటీలోని విల్లా నం. 89లో పురుషోత్తంరెడ్డి, విల్లా నం. 22లో నర్సింహారెడ్డి తమ కుటుంబసభ్యులతో కలిసి ఉంటున్నారు. పురుషోత్తంరెడ్డి తన కుటుంబసభ్యులతో కలిసి తీర్థయాత్రలకు వెళ్లాడు. నర్సింహారెడ్డి సైతం కుటుంబసభ్యులతో కలిసి తన స్వగ్రామమైన నార్కట్‌పల్లికి వెళ్లాడు. కాగా, శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత గోల్డెన్ లీవ్స్ విల్లాస్‌లోకి దుండగులు ప్రవేశించారు. పురుషోత్తంరెడ్డికి చెందిన విల్లా నం. 89 ఇంటి తాళం పగులగొట్టి, లోనికి ప్రవేశించారు. ఆ ఇంట్లో ఉన్న 40 తులాల బంగారు ఆభరణాలు, లక్ష నగదును దోచుకెళ్లారు. అదేవిధంగా.. విల్లా నం. 22 తాళం కూడా పగులగొట్టిన దుండగులు.. ఆ ఇంట్లోకి ప్రవేశించారు. ఆ ఇంట్లో దొంగలకు నగలు దొరకలేదు. ఉదయం ఆ ఇంటిలో పని చేసేందుకు వచ్చిన పని మనిషి వచ్చింది. పురుషోత్తంరెడ్డి ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించి.. వెంటనే యజమానికి ఫోన్ ద్వారా సమాచారమిచ్చింది. హుటాహుటిన ఇంటికి చేరుకున్న పురుషోత్తంరెడ్డి.. ఇంట్లో దాచిన బంగారు ఆభరణాలు, నగదు అపహరణకు గురైనట్లు గుర్తించాడు. పురుషోత్తంరెడ్డి భార్య హేమలతారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. గేటెడ్ కమ్యూనిటీలో అమర్చిన సీసీటీవీ కెమెరాలు పని చేయడంలేదని పోలీసులు గుర్తించారు. ఓ విల్లాకు చెందిన యజమాని ఇంట్లో పని చేస్తున్న సీసీ టీవీ కెమెరాలను పరిశీలించగా.. అర్ధరాత్రి వేళ నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు గేటెడ్ కమ్యూనిటీలోకి ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. క్లూస్ టీమ్స్, డాగ్‌స్క్వాడ్‌ను రప్పించి ఆధారాలను సేకరించారు. చోరీకి పాల్పడింది పార్టీ గ్యాంగ్ అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఏసీపీ కృష్ణయ్య ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ

4 తులాల బంగారు నగలు, 2లక్షల నగదు అపహరణ

పీర్జాదిగూడ, జూలై 7: దైవ దర్శనానికి వెళ్లి వచ్చే సరికి ఇంటి తాళాలు పగలగొట్టిన దుండగులు రూ.3 లక్షల విలువజేసే బంగారు నగలు, సుమారు రూ.2 లక్షల నగదు, 40 తులాల వెండి వస్తువులు దొంగిలించారు. ఈ ఘటన మేడిపల్లి పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. బోడుప్పల్ గ్రీన్‌సిటీ కాలనీలో నివాసముంటున్న రమేశ్ మెటీరియల్ కాంట్రాక్టర్. ఈ నెల 3న కుటుంబసభ్యులతో కలిసి అరుణాచల పుణ్యక్షేత్రం దైవదర్శనానికి వెళ్లాడు. తిరిగి ఆదివారం తెల్లవారు జామున వచ్చి చూడగా.. ఇంటి తాళం పగలగొట్టి ఉంది. ఇంటిలోకి వెళ్లి చూడగా.. బీరువాలో దాచిన రూ.3లక్షల విలువైన 4 తులాల బంగారు నగలు, సుమారు రూ.2 లక్షల నగదు, 40 తులాల వెండి వస్తువులు కనిపించలేదు. బాధితుడు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు డీఎఫ్ఐ బాధితులతో సమావేశం

సిటీబ్యూరో, జులై 7 (నమస్తే తెలంగాణ): సీసీఎస్‌లో నమోదైన ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ (డీఎఫ్ఐ)కు సంబంధించిన కేసుపై బాధితులతో సోమవారం సీసీఎస్ భవనంలోని ఐదో అంతస్తులో సమావేశం ఉన్నట్టు డీసీపీ శ్వేత తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటల నుంచి ఈ సమావేశం జరుగుతుందని, బాధితులు ఈ సమావేశానికి హాజరుకావాలని డీసీపీ కోరారు.

లైంగికదాడికి యత్నం.. వ్యక్తి అరెస్ట్

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 7: కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్టాప్‌లో ఒంటరిగా ఉన్న మహిళపై లైంగికదాడికి యత్నించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు కథనం ప్రకారం.. నర్సాపూర్ సమీపంలోని కేశంపేటకు చెందిన ఓ మహిళ (30) కుటుంబంలో గొడవలు జరగడంతో.. మనస్తాపంతో నాలుగు రోజుల కిందట తన ఏడేళ్ల బాలుడిని తీసుకొని ఆర్టీసీ ఫ్రీ బస్‌లో కేపీహెచ్‌బీ కాలనీకి చేరుకుంది. నాలుగు రోజులుగా అక్కడే పరిసరాల్లో ఉంటున్నది. ఇదిలా ఉండగా.. శంషీగూడ నివాసి బంటి ఆటోడ్రైవర్. తాగిన మత్తులో ఉన్న అతడు ఒంటరిగా కనిపించిన ఆ మహిళపై అఘాయిత్యానికి యత్నించాడు. ఆమె కేకలు వేయడంతో స్థానికులు గమనించి.. అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బాధిత మహిళ సోదరుడికి సమాచారం అందించి.. కౌన్సెలింగ్ తర్వాత ఆమెను ఇంటికి పంపించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.210 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS BR. Mahabubnagar ... Disputant
And
P. Shailaja and others ... Opponents
To
NOTICE
1) P. Shailaja W/o P. Karunakar Reddy, Aged: 43 years, Occ: Pro. Sandhya Kiram, R/o H.No.Plot No.35, Raghavendra Colony, Shadnagar (V&M), Rangareddy Dist.
2) K. Rukmaiah, S/o K. Chandraiah, aged 40 years, Occ: Secondary Grade Teacher, O/o Primary School at Pilloniguda (V), Shabad (M), Rangareddy (D).
3) A. Krishna, S/o A. Venkataiah, Aged 42 years, Occ: Secondary Grade Teacher, O/o Primary School at Errskunts Thanda (V), Shamshabad (M), Rangareddy (D), R/o H.No.2-135, Narkhoda (V), Shamshabad (M), Rangareddy (D).
6) K. Karunakar Reddy, S/o P. Krishna Reddy, Aged : 49 years, Occ: Business, R/o H.No. 35, Raghavendra Colony, Shadnagar (V), Farooqnagar (M), Rangareddy (D). ..Opponents
Claim for Recovery of Rs.14,48,232/- (Rupees Fourteen Lakhs Fourty Eight Thousand and Two Hundred Thirty Two only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 27-07-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

గంజాయితో పట్టుబడ్డ వ్యక్తి అరెస్టు

పీర్జాదిగూడ, జూలై 7: నిషేదిత గంజాయిని అక్రమంగా తీసుకెళ్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని రిమాండ్ తరలించిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పీర్జాదిగూడ సాయికృష్ణ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న సారగండ్ల శివ (20) గంజాయికి అలవాటు పడడమే కాకుండా గత కొంతకాలంగా గంజాయిని పరిసర ప్రాంతాల వారికి విక్రయిస్తున్నాడు. ఆదివారం పీర్జాదిగూడలో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానస్పదంగా కనిపించడంతో శివను అదుపులోని తీసుకుని విచారించగా బ్యాగు లో 50 గ్రాముల గంజాయిని, ద్విచక్ర వాహనం స్వాధీనం పరుచుకున్నారు.

'సీతంబాయి పొలం' పుస్తకావిష్కరణ

తెలంగాణకు చెందిన ప్రముఖ కథా రచయిత, సీనియర్ పాత్రికేయుడు ఎ.యం. అయోధ్యా రెడ్డి తాజా కథల సంపుటి 'సీతంబాయి పొలం' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం గచ్చిబౌలి పరిధిలోని గోపన్‌పల్లి జర్నలిస్టు కాలనీకి చెందిన సొసైటీ కార్యాలయంలో జరిగింది. ప్రముఖ కథా రచయిత, సీనియర్ పాత్రికేయుడు, పూర్వ నవ్య వీక్లీ సంపాదకుడు ఏ.ఎస్. జగన్నాథశర్మ కార్యక్రమానికి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. స్థానిక జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సమావేశానికి ఆత్మీయ అతిథిగా హాజరైన అయోధ్యారెడ్డి కథా రచయితగా తన సుదీర్ఘ ప్రయాణంలోని అనుభవాలను వెల్లడించారు.

వర్షాలు పడాలని ప్రార్థనలు..

మర్పల్లి, జూలై 7: మండల కేంద్రంలోని సిలువగుట్ట వద్ద ఆదివారం క్రైస్తవులు పాస్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని వేడుకున్నారు.

అనుమానాస్పద స్థితిలో ..

కుత్బుల్లాపూర్, జూలై 7:అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ ప్రవీన్‌కుమార్ తెలిపిన ప్రకారం.. మేడ్చల్ కేఎల్ఆర్ విజయనగర్ ప్రాంతానికి చెందిన బానోతు రాజేశ్‌కుమార్(28) వృత్తిరీత్యా డ్రైవర్‌గా కొంపల్లిలోని అపర్ణఫాంగ్రోస్‌కు చెందిన సంజయ్ అగర్వాల్ వద్ద పని చేస్తున్నాడు. శనివారం రోజువారి మాదిరిగానే పనికి వెళ్లి రాత్రి ఇంటికి రాలేదు. ఇంట్లో వారు ఫోన్ చేస్తే సమాధానం లేకపోవడంతో అప్పుడప్పుడు ఇలాగే ఉంటాడని ఊరుకున్నారు. కాగా, సోమవారం తెల్లవారుజామున రాజేశ్ తండ్రికి ఓ వ్యక్తి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడికి వెళ్లి చూడగా రాజేశ్ అప్పటికే మృతి చెంది ఉన్నాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, రాజేశ్ మృతిపై బాధిత కుటుంబసభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
CHANGE OF NAME
I, MAREDDY INDIRAMMA, D/o. Yadagiri Reddy, R/o. 7-380/2, Three Shakti Nagar, Ibrahimpatnam, RR Dist. Changed My Name as KANDI INDIRA, W/o. Kandi Shekhar Reddy.
NT-326022
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అనాథలు, బాల కార్మికుల గుర్తింపునకు స్పెషల్ డ్రైవ్

శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల చివరి వరకు..

1098 హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు

మేడ్చల్, జూలై 6 (నమస్తే తెలంగాణ): అనాథలు, బాల కార్మికుల గుర్తింపునకు శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. ఆపరేషన్ ముస్కాన్-10 పేరిట పిల్లల భవితవారి భరోసాకు ఈ నెల చివరి వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో 14 ఏండ్ల లోపు ఉన్న అనాథలు, బాల కార్మికులు, నిరాశ్రయులైన పిల్లలు అక్రమ రవాణాకు గురవుతున్న బాల బాలికలు, భిక్షాటన చేస్తున్న పిల్లలను స్పెషల్ డ్రైవ్ ఆపరేషన్ ముస్కాన్ ద్వారా గుర్తించనున్నారు. గుర్తించిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించడం లేదా అనాథ శరణాలయాల్లో చేర్పించనున్నట్లు శిశు సంక్షేమ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమానికి సంబంధించి చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. బాలకార్మికులు, భిక్షాటన చేస్తున్న బాల బాలికలు, బాలికలు ఎక్కడైన అక్రమ రవాణాకు గురి కాబడుతున్నట్లు తెలిస్తే.. చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకోనున్నారు. ఈ నంబర్ 24 గంటలు పని చేస్తుందని అధికారులు తెలిపారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ కమిటీని శిశుసంక్షేమ శాఖ ఏర్పాటు చేసింది. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ముందే గుర్తించిన ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి బాలకార్మికులు, భిక్షాటన చేస్తున్న వారిని గుర్తిస్తుంది. బాల కార్మికులతో పని చేయించుకుంటున్న యజమానులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నెల చివరి వరకు డ్రైవ్‌ను నిర్వహించి పిల్లలకు భరోసానిచ్చేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. టాస్క్‌ఫోర్స్ కమిటీలో వివిధ విభాగాల అధికారులను భాగస్వాములను చేశామని తెలిపారు.